
# స్పీడ్ బ్రేకర్

కథ

ఎ.ఎన్.కె.బి.కృష్ణ



అప్పుడే వాకింగ్ నుంచి వచ్చిన రామ్మూర్తి గారు హాలులో పేపరు చదువుతున్న మనవడిని చూసి సంతోషంతో...

''ఎప్పుడొచ్చావ్ తాతా!... ఎలా వుంది ఉద్యోగం'' అంటూ తనను చూసి లేచి నిలబడిన మనవడిని ఆప్యాయంగా అక్కున చేర్చుకొని పలకరించారాయన.

''ఎలా వున్నారు తాతగారు! ఆరోగ్యం బాగానే వుందా? మేడ మీద కొన్ని రౌండ్స్ తిరగొచ్చు కదా. ఎందుకు చలిగాలిలో వాకింగ్ చేయడం?'' అన్నాడు మనవడు రాజేష్.

''ఈ పెద్దోళ్లతో పెద్ద చావొచ్చి పడింది. ప్రతి ఇంట్లో ఈ ముసలోళ్లు వుండి మనల్ని హ్యాపీగా జీవితాన్ని ఎంజాయ్ చెయ్యనివ్వడం లేదురా'' అంటున్నాడు రేవంత్.
''ఏమయిందిరా'' అన్నాడు రాజేష్.
''మా ఇంట్లో మా నాయినమ్మ, తాతయ్య వున్నారురా. నేనంటే ఎంత ఇష్టమో చెప్పలేను. నాకు కూడా వాళ్లంటే ప్రాణమే. కాని మా తాత వున్నాడు చూడు, ఇక ఒకటే సొద పెడతాడురా బాబూ. కంపెనీలో నేను వినయ విధేయతలతో కష్టపడి పనిచేయాలట. కంపెనీ కదలకూడదంట. దాని వలన కంపెనీ వాళ్లు మనల్ని ఎంతో ఆదరిస్తారంట. ఏదేదో చెప్తాడురా బాబూ...''

రాజేష్ ఫైనలియర్ బిటెక్ చదువుతుండగానే క్యాంపస్ సెలక్షన్స్‌లో సెలక్ట్ అయి మల్టీ నేషనల్ కంపెనీలో సంవత్సరానికి సుమారు ఐదు లక్షల జీతంతో ఉద్యోగం వచ్చేసింది. రెండు నెలల క్రితం కంపెనీలో చేరాడు. ఉద్యోగంలో చేరాక ఇదే రావడం.

''తాతా బాగానే వున్నానురా. కొంచెం సేపన్నా అలా బయటి ప్రపంచంలో తిరగకపోతే వుండలేనురా. సరే నీకు వచ్చే జీతం ఎలా ప్లాన్ చేస్తున్నావు?''

''ప్రస్తుతానికి ఎంజాయ్ చేస్తున్నాను తాతగారూ కొంతకాలం పోయాక ఆలోచిస్తాను''

''నాన్నా డబ్బు మన చేతిలో పడినప్పుడు ఖర్చు పెట్టే కొద్దీ ఇంకా ఖర్చు పెట్టాలని అనిపిస్తుంది. అదే కొంచెం డబ్బు దాచేవనుకో, ఇంకా దాచాలని అనిపిస్తుంది. బ్యాంకుల్లో దాస్తుంటారు చూశావా, లేదో. ఈసారి బ్యాంకుకి వెళ్లినప్పుడు చూడు. 'ఆదా చేసిన డబ్బు మధురమైన సంగీతం లాంటిది. మీరు డబ్బు ఆదా చేసి, ఆ సంగీతం వింటూ నాట్యం చేయండి.' అని రాసి వుంటుంది. ఇంతకీ నెలకి ఎంత డబ్బు బ్యాంక్‌లో వేయాలనుకుంటున్నావ్''

''ఇంకా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేదు తాతగారూ''

''రామ్మూర్తిగారు నిట్టూర్చి-అయితే మీ నాన్న నీకు ఏం చెప్పలేదా?'' అన్నారాయన.

ఇంతలో రాజేష్ ఫ్రెండ్స్ ఇద్దరు వచ్చి హాలులో నిలబడి వున్నారు. ''హాయ్ రాజేష్ ఎప్పుడు వచ్చావు'' అంటూ..



వాళ్లు చలపతి, రేవంత్. ఈ ఇద్దరికీ కూడా రాజేష్‌తో పాటే ఉద్యోగాలు వచ్చేశాయి. రామ్మూర్తిగారు లేచి తన బెడ్‌రూంలోకి వెళ్లిపోయారు. ఆయనకు వాళ్ల మాటలు, కేరింతలు, వినిపిస్తూనే వున్నాయి.

''ఏరా రాజేష్...మీ తాత క్లాసు పీకుతున్నాడు ఏమిటి?''

''అవును రా... డబ్బు పొదుపు చెయ్యమనీ, పొదుపు చేసిన డబ్బు సంగీతంలాంటిదనీ, డబ్బు పొదుపు చేస్తే, ఆ తర్వాత సంగీతం వింటూ డ్యాన్స్ చేయవచ్చుననీ ఏదో సోదీ చెబుతున్నారు'' అంటున్నాడు రాజేష్.

''సంగీతం వింటూ డ్యాన్స్ చేయడానికి డబ్బే పొదుపు చేయలేమిటి? మంచి మ్యూజిక్ సిస్టం కొనుక్కుంటే ఏ డ్యాన్స్ కావాలంటే ఆ డ్యాన్స్ చేయవచ్చును. ఏమిటో...'' అన్నాడు చలపతి.

''ఈ పెద్దోళ్లతో పెద్ద చావొచ్చి పడింది. ప్రతి ఇంట్లో ఈ ముసలోళ్లు వుండి మనల్ని హ్యాపీగా జీవితాన్ని ఎంజాయ్ చెయ్యనివ్వడం లేదురా'' అంటున్నాడు రేవంత్.

''ఏమయిందిరా'' అన్నాడు రాజేష్.

''మా ఇంట్లో మా నాయినమ్మ, తాతయ్య వున్నారురా. నేనంటే ఎంత ఇష్టమో చెప్పలేను. నాకు కూడా వాళ్లంటే ప్రాణమే. కాని మా తాత వున్నాడు చూడు, ఇక ఒకటే సొద పెడతాడురా బాబూ. కంపెనీలో నేను వినయవిధేయతలతో కష్టపడి పనిచేయాలట. కంపెనీ కదలకూడదంట. దాని వలన కంపెనీ వాళ్లు మనల్ని ఎంతో ఆదరిస్తారంట. ఏదేదో చెప్తాడురా బాబూ...''

''అయితే నిన్ను పర్మనెంటుగా ఆ కంపెనీలోనే వుండిపొమ్మనా ఆయన ఉద్దేశం''

''నా బొంద. నేను అప్పుడే నెగోషియేషన్స్ చేస్తున్నా. ఆన్‌లైన్‌లో మరో కంపెనీ నుంచి ఆఫర్స్ వస్తున్నాయి. సంవత్సరానికి మినిమమ్ ఆరులక్షలు కావాలని అడుగుతున్నాను. వాళ్లు వొప్పుకుంటే నేనెళ్లిపోతాను ఆ కంపెనీకి''

ఇంతలో...

''సర్లే మీ గోల ఇలా వుందా? మా తాత, నాయనమ్మ అయితే నాకు సూక్తిముక్తావళి బోధిస్తుంటారు. రాత్రుళ్లు త్వరగా పడుకోవాలనీ, ఉదయాన్నే త్వరగా నిద్ర లేవాలని, దేముడికి పూజ చేసుకోవాలనీ, అమ్మానాన్నలను గౌరవించాలనీ, ప్రతి నెల నాన్నగారికి డబ్బు పంపించాలి. వాళ్లు ఎంతో కష్టపడి చదువు చెప్పించారు. కాబట్టి వాళ్ల రుణం తీర్చుకోవాలని...అబ్బబ్బా... ఇలాగా సొదకొట్టి

నా ప్రాణం తినేస్తారనుకో. అయినా ఒరేయ్, ఈ ముసలోళ్లని ఇళ్లల్లో వుంచుకోకూడదురా. ముసలోళ్లందరినీ ఒకే చోట వుండేట్లు ఒక ఆశ్రమంలాంటి చోట పడేయాలి. అంతగా కాకపోతే వాళ్లని చూడడానికి మనమే వెళ్లవచ్చును''అంటున్నాడు చలపతి.

''అది కాదురా...మీకో చిత్రమైన విషయం చెప్పనా...పాత కాలం రోజుల్లో మాడాడీ ఎనభై రూపాయల జీతంతో మొదలుపెట్టి, ముప్ఫై సంవత్సరాలు ఉద్యోగం చేస్తే ఇరవైవేలు అయిందట. ఎంత ఫన్నీగా వుందో చూశావా? మరి మనం అలా కాదు. సంవత్సరానికి ఐదు లక్షల జీతంతో ఉద్యోగంలో చేరతాం. ఆ తరువాత ఆఫర్ వస్తే, పది లక్షల శాలరీ ఉద్యోగంలోకి షిఫ్ట్ అయిపోతాం. ఒక వేళ ఫారిన్ ఆఫర్ వస్తే విదేశాలకు ఎగిరిపోతాం మరో కంపెనీలో కోట్లు సంపాదించడానికి. వాళ్లలాగ మనం ఒకేచోట పాతుకు పోయి వుండిపోతే లైఫ్‌లో డెవలప్‌మెంట్ ఏదిరా?''అన్నాడు రేవంత్.

రాజేష్ ఏమంటాడో వినాలని వుంది రామ్మూర్తిగారికి. వాడి భావాలు అలా వుండవు గాక వుండవు అనుకున్నారాయన. ఎంతైనా వాడు తన మనవడు అనుకుంటూ మీసాలపై చేయి వెళ్లింది ఆయనకు.

''అవునురా...మనకీ ఆఫ్ లైఫ్ ఏమిటి? వాళ్ల బ్లడీ లైఫ్ ఏమిటి? మనం జాబ్‌లో చేరిన రెండు సంవత్సరాల లోపే ఇంట్లో డబుల్‌కాట్, డ్రెస్సింగ్ టేబుల్, డైనింగ్ టేబుల్ సెట్, కుకింగ్ రేంజ్, ప్లాస్మా టీవీ, మ్యూజిక్ సిస్టమ్, కంప్యూటర్ సిస్టమ్ విత్ ప్రింటర్, డిజిటల్ కెమేరా వగైరాలు సమస్తమూ కొనేయాలి. ఫ్లాట్ కొనేయాలి. మంచి కారు కొని దాంట్లో తిరగాలి. అంతేకాని, ప్రతినెలా వాయిదాలు కట్టి సామాన్లు కొనుక్కోవడం, బ్యాంక్‌లో డబ్బు దాచుకోవడం. ఛీ.. ఒక జోక్ చెప్పనా మా డాడీ జాబ్‌లోకి చేరేక పదిహేనేళ్లకి డబుల్‌కాట్ కొన్నారుట. ఇదంతా ఒక ట్రాష్‌రా. ఈ పెద్దోళ్ల వుపన్యాసాలు వినలేక ఛస్తున్నామనుకో'' అంటున్నాడు రాజేష్. అందరూ పగలబడి నవ్వుకుంటున్నారు.

బెడ్‌రూమ్‌లో కూర్చుని ఈ మాటలు విన్న రామ్మూర్తిగారికి బాధపడాలో, సంతోషించాలో తెలియడం లేదు.


''తమని వృద్ధిలోకి తీసుకువచ్చిన తల్లి దండ్రులకు తాము ఏం చేయగలం'' అని గాని, తమ కోసం తెల్లవారి లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకునే వరకూ ముద్దు మురిపాలతో చూసుకుంటూ సపర్యలు చేసిన పిచ్చి తల్లి గురించి గానీ, ఏం ఆలోచిస్తున్నారు?


తమకు ఉన్నత విద్యాభ్యాసం చేయించే క్రమంలో తండ్రి ఎంత కష్టపడ్డాడో, తండ్రికి తాము ఏమైనా సాయం చెయ్యగలమా? అన్నదిగాని వాళ్ల కబుర్లలో భాగం అయ్యిందా?

అపరిమితమైన వేగంతో కదిలిపోతున్న ఈ జీవన గమనంలో ముసలాళ్లు పరిగెత్తలేరు. అందుకని ఆ వేగవంతమైన గమనాన్ని కనీ కనిపించని కళ్లతో, కనిపించినంత వరకూ కళ్లు చికిలించి చూడడం తప్పితే చేయగలిగిందేమీ లేదు.

'పెద్దల మాటలు చద్ది మూటలు' అన్న నానుడి వెనకటి చాదస్తాలు. దానిని 'పెద్దల మాటలు పనికి రాని సోది' అని మారిస్తే బావుంటుందేమో. ఏది ఏమైనా ముసలోళ్లు యువతరానికి స్పీడ్‌బ్రేకర్లు. రామ్మూర్తిగారి మనసు మూగబోయింది.

★






కాకతీయ గడపలో కాలు పెట్టండి
మీ గుమ్మానికి కళ్యాణ తోరణం కట్టండి

కాకతీయ మ్యారేజెస్ ప్రై. లిమిటెడ్

103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500 073.
ఫోన్ : 040-2374 7777, 09396 999 999



శ్రీమతి & శ్రీ చిరంజీవి యలమంచి

FREE online registration & Free search

AN ISO 9001:2000 ORGANISATION
www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

| | | | |
|---|---|---|---|
| అమీర్‌పేట్ | 098481 55222 | చెన్నై (అన్నానగర్) | 093839 99999 |
| కూకట్‌పల్లి | 093913 11444 | (చెన్నై) టి. నగర్ | 093400 99993 |
| ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ | 099855 47475 | (చెన్నై) పోరూర్ | 093855 99077 |
| దిల్‌సుఖ్‌నగర్ | 098485 66733 | (చెన్నై) తాంబరం | 093400 99993 |
| విజయవాడ | 093922 92939 | బెంగుళూరు | 093429 39345 |
| గుంటూరు | 098485 35375 | జయానగర్ | 093429 39343 |
| తెనాలి | 098480 31931 | మైసూరు | 093429 39342 |
| విశాఖపట్నం | 098481 63833 | కోయంబత్తూరు | 093457 94668 |
| రాజమండ్రి | 098485 35377 | సేలం | 093855 99066 |
| కాకినాడ | 098483 37378 | మధురై | 093603 35233 |
| ఖమ్మం | 093470 59988 | వెల్లూర్ | 093449 94400 |
| ఒంగోలు | 098487 11223 | తిరుచి | 098428 01111 |
| నెల్లూరు | 098481 97222 | పాండిచ్చేరి | 098421 27777 |
| తిరుపతి | 098485 35378 | ఈరోడ్ | 093855 99011 |
| కర్నూల్ | 093900 33815 | అనంతపూర్ | 093460 09348 |

www.kaakateeya.com